క్లుప్తంగా

బాబా సన్నిధిలో ఎమ్మెల్యే



బాబాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: ఆనందపురంలో కొలువుదీరిన షిర్డీ సాయిబాబాను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం దర్శించుకున్నారు. బాబా వార్షికోత్సవ వేడుకల సందర్భంగాపూజలు చేశారు.

మృతుని కుటుంబానికి రూ.2.10 లక్షలు సాయం



శివకేశవకు చెక్ అందజేస్తున్న వీసీ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి పప్పల రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ కుటుంబానికి వర్సిటీ ఉద్యోగులు ఒక్క రోజు వేతనం కింద రూ.2.10 లక్షలను మృతుని కుమారుడు పప్పల శివకేశవకు గురువారం వైస్‌చాన్సలర్ నిమ్మ వెంకటరావు అందజేశారు.

విజిలెన్స్ ఎస్సై సురేష్‌బాబుకు ప్రశంసాపత్రం



అవార్డు అందుకుంటున్న ఎస్సై సురేష్‌బాబు

అరసవల్లి: తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ విజిలెన్స్ ఎస్సైగా స్థానిక సర్కిల్‌లో పనిచేస్తున్న బి.సురేష్‌బాబుకు డిస్కం స్థాయి ఉత్తమ అధికారిగా అవార్డు లభించింది. రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం విశాఖలోని విద్యుత్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో సీఎండీ సంతోషరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

క్రీడాకారులకు సన్మానం



సత్కారం అందుకున్న క్రీడాకారులు

ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. వీరిని గురువారం సర్పంచ్ పైడి భాస్కరరావు శాలువతో కప్పి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.కృష్ణకుమారి, పీడీ మొజ్జాడ వెంకటరమణ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల విజేతకు అభినందనలు



రజనీకి బహుమతి అందజేస్తున్న చిన్నారావు

లావేరు: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని లావేరు పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, వెంకటాపురం హైస్కూల్ హెచ్‌ఎం అరుణకుమారి అన్నారు. వెంకటాపురం హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న కిల్లాన రజనీ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతగా నిలవడంతో గురువారం అభినందించి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొంతు ఎల్లంనాయుడు, మీసాల త్రినాథరావు, శంబాన మహలక్ష్మునాయుడు, తరిగొప్పల జగన్నాథం, వార్డు మెంబర్ వావిళ్ల రామారావు, పీఎంసీ చైర్మన్ గేదెల సూర్యారావు, హైస్కూల్ పీడీ సీతరాం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం న్యూకాలనీ: శర్వాణి విద్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సంస్థ అధినేత అంధవరపు సూరిబాబు



శ్రీకాకుళం పాతబస్టాండ్: జెండా ఎగురవేస్తున్న వినియోగదారుల కమిషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.చిరంజీవి



శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న హెల్త్ ఆఫీసర్ వెంకటరావు



ఎచ్చెర్ల క్యాంపస్:నాగార్జునా అగ్రికెం పరిశ్రమలో గణతంత్ర వేడుకలు



రణస్థలం: జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్: గురజాడ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జెండా ఎగుర వేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం రూరల్: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ రఘు

మది నిండా.. జాతీయ జెండా



శ్రీకాకుళం న్యూకాలనీ:జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



గార: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, ఎంపీపీ రఘురాం



జి.సిగడాం: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు, ప్రజాప్రతినిధులు



లావేరు: లింగాలవలసలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఏఎంసీ డైరెక్టర్ అప్పలనాయుడు, నాయకులు



శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



శ్రీకాకుళం న్యూకాలనీ: గౌరవ వందనం చేస్తున్న బీజేపీ నాయకులు



ఎచ్చెర్ల: ధర్మవరం గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం అర్బన్: ఇందిరా విజ్ఞానభవన్‌లో జెండా వందనం చేస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సత్యవతి



శ్రీకాకుళం న్యూకాలనీ: మహిళా డిగ్రీ కళాశాలలో భరతమాత వేషధారణలో విద్యార్థినులు



రణస్థలం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ గీతం ఆలపిస్తున్న విద్యార్థులు



శ్రీకాకుళం న్యూకాలనీ: న్యూసెంట్రల్ స్కూల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న డైరెక్టర్లు శ్రీకాంత్, శ్రీదేవి, ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు



శ్రీకాకుళం రూరల్: జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్ వెంకటరావు



శ్రీకాకుళం రూరల్: రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం అర్బన్: డీసీఎంఎస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ముస్లిం సోదరులు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గణతంత్ర వేడుకలు



శ్రీకాకుళం అర్బన్: డీసీసీబీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సీఈవో వరప్రసాద్



శ్రీకాకుళం అర్బన్: జిల్లా గ్రంథాలయంలో గణతంత్ర వేడుకలు

రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర సమరయోధుల ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు.

–సాక్షి నెట్‌వర్క్

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు పురస్కారం



ఎక్సైజ్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న రమణమూర్తి

శ్రీకాకుళం క్రైమ్ : శ్రీకాకుళానికి చెందిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి. రమణమూర్తి విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్ చేతుల మీదుగా గురువారం పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

కోఆర్డినేటర్‌కు సత్కారం

శ్రీకాకుళం పాతబస్టాండ్: డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ మేరీ గ్రేస్‌ను అనకాపల్లికి చెందిన దళిత నాయకుడు, ప్రజాబంద్ పార్టీ నేత పడవల చక్రవర్తి గురువారం ఆమె చాంబర్‌లో కలిసి సత్కరించారు. గ్రేస్ గతంలో అనకాపల్లిలో పనిచేశారు. పదోన్నతిపై జిల్లాకు కోఆర్డినేటర్‌గా వచ్చారు.

వివాహిత అదృశ్యం

శ్రీకాకుళం క్రైమ్ : పట్టణంలోని ఓ వివాహిత అదృశ్యమైనట్లు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పి.శ్రీనివాసరావు తెలిపా రు. గుజరాతీపేట మురపాలవీధికి చెందిన వివాహిత నీలమ్మకాలనీ సచివాలయంలో వార్డు వలంటీరుగా పనిచేస్తోంది. ఈమె భర్త ప్రయివేటు ఎలక్ట్రీషియన్. వీరిద్దరికీ పదేళ్ల బాలుడు ఉన్నాడు. బుధవారం ఉదయం 9 గంటలకు సచివాలయానికి వెళ్తానని బాబుతో వెళ్లిన వివాహిత తిరిగి రాకపోవడంతో భర్త గురువారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

భక్తిశ్రద్ధలతో శ్రీపంచమి పూజలు



బలగలో విద్యార్థితో అక్షరాభ్యాసం చేయిస్తూ..



పీఎన్‌కాలనీలోని వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో అక్షరాభ్యాసాలు



మురపాక కేజీబీవీ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం



సరస్వతీదేవిగా లలితాదేవి

శ్రీకాకుళం కల్చరల్/లావేరు/ఎచ్చెర్ల క్యాంపస్: సరస్వతీ దేవి పుట్టిన రోజు సందర్భంగా గురువారం శ్రీపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.